www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 6 ఫిబ్రవరి 2023



మహాశివరాత్రి గోడపత్రికల ఆవిష్కరణ


ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈనెల 13 నుంచి 26వ తేదీ వరకు జరగబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గోడపత్రికలను స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి, పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆదివారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాలకమండలితో కలిసి ఈసంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేస్తామన్నారు. ఆర్డీవో రామారావు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు సాధన మున్నా రాయల్, రమాప్రభ, పసల సుమతి, కొండూరు సునీత, లక్ష్మీ పాల్గొన్నారు.



నేడు చిత్తూరులో యువగళం

- కార్పొరేషన్లను నిర్వీయం చేసిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుంది..
- యువగళం పాదయాత్రలో లోకేష్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కుప్పం, పలమనేరు, పూతలపట్టు నియోజవర్గాల్లో పాదయాత్ర పూర్తి చేస్తున్న నారా లోకేష్ యువగళం పాదయాత్ర సోమవారం చిత్తూరుకు చేరుకోనుంది. ఆదివారం తవణంపల్లి, ఐరాల, కాణిపాకంలో పాదయాత్ర సాగింది. కాణిపాక వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్న లోకేష్ సమీపంలోని ఓకళ్యాణ మండపంలో సిడిఎం సదస్సు నిర్వహించారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా పూతలపట్టు నియోజవర్గ పరిధిలో పాదయాత్ర సాగే దారి వెంబడి భారీగా ప్లెక్సీలు, తోరణాలతో నింపేశారు. మాజీ మంత్రి అమరనాథరెడ్డి, యువనాయకులు వసంత్ కుమార్, పూతలపట్టు ఇన్‌చార్జి యువరాజులు నాయుడులు లోకేష్ బాబు వెంట నడిచారు. జగన్ ప్రభుత్వ తీరుపై విమర్శలు సంధిస్తూ పాదయాత్ర సాగింది. యువగళం పాదయాత్రలో పూతలపట్టు నియోకవర్గ యువత పెద్దసంఖ్యలో పాల్గొని లోకేష్ బాబు వెంట నడిచారు. తవణంపల్లి వద్ద గాండ్ల కులపెద్దలు నారా లోకేష్‌ను కలిసి గాండ్లకార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విన్నవించుకున్నారు. కాణిపాకం సమీపంలోని సిడిఎం కళ్యాణ మండపంలో నిర్వహించిన బీసీల సదస్సులో నారా లోకేష్ జగన్ ప్రభుత్వం బీసి అభివృద్ధిని విస్మరించిందని తెలుగుదేశం పార్టీ బీసిల అభివృద్ధికి పెద్దపీట వేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి బీసిలతో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేసినంత మాత్రన సరిపోదని నిధులు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పోరేషన్లకు నిధులు మంజూరు చేయకుండా నిర్వీయం చేసిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. బీసీలంతా ఏకతాటిపై నిలబడి అరాచక సైకో ముఖ్యమంత్రికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కాణిపాకం నుంచి సాయత్రానికి చిత్తూరు నగర శివార్లలోని పంట్రంపల్లి వద్దకు చేరుకున్న లోకేష్ రాత్రి అక్కడే బసచేయనున్నారు. సోమవారం ఉదయం చిత్తూరు నియోజకవర్గంలోకి పంట్రంపల్లి పల్లి నుంచి ఉదయం 8 గంటలకు పాదయాత్ర ప్రారంభకానుంది. చిత్తూరులో యువగళం పాదయాత్రను జయప్రదం చేసేందుకు తెలుగుదేశం నేతలు ఏర్పాట్లును పూర్తి చేశారు. గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభకు ఏర్పాట్లు చేశారు. సంతపేట మీదుగా గాంధీ విగ్రహం తెలుగుదేశం జిల్లా పార్టీ కార్యాలయం మీదుగా ఆర్ఎల్ కళ్యాణ మండపం మీదుగా పాదయాత్ర సాగనుంది.


మహిళాకార్యకర్తల అభిమానం


సెల్ఫీ తీసుకుంటూ..


కాణిపాకంలో..

నేడు అంగన్వాడీల ధర్నా

ఫేస్ యాప్ రద్దు చేయాలి
గ్రాట్యూటీ చెల్లించాలి: సిఐటియు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కింద రూ.26వేల కనీసవేతనం ఇవ్వాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో 6న సోమవారం తిరుపతి కలెక్టరేట్ వద్ద వేలాది మందితో ధర్నా చేపడుతున్నట్టు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వాణిశ్రీ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు మాటలు చెప్పడం మినహా ఆచరణలో అంగన్వాడీలకు తోడ్పడింది లేదని తీవ్రంగా విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీలపై రోజురోజుకు వేధింపులు అధికమవుతున్నాయని, అధికార పార్టీ నాయకుల కారణంగా తాము తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ పథకాలు అంగన్వాడీలకు వర్తింప చేయడానికి ప్రభుత్వం నిరాకరిస్తున్నదని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ పథకాల విజయవంతంకై తాము కషిచేస్తుంటే, తమ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అలసత్వం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వాణిశ్రీ డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల పేరుతో తమల్ని బానిసల కంటే హీనంగా చూస్తున్నారని, గౌరవవేతనం ఇచ్చి ఏళ్లతరబడి బానిసలుగా పని చేయించుకుంటున్నారని విమర్శించారు. కర్ణాటక తరహాలో తక్షణం అంగన్వాడీలకు గ్రాట్యూటీని అమలు పరచాలని, వేతనాలు పెంచాలని, వేధింపులకు కారణమవుతున్న ఫేస్ యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 6వ తేదీ సోమవారం నాడు తిరుపతి కలెక్టరేట్ వద్ద వేలాది మంది అంగన్వాడీలు, ఆయాలతో కలిసి పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టులు, సెక్టార్ల నుంచి అంగన్వాడీ కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు.

సిపిఎస్‌ను రద్దు చేయాలి

సంకల్ప దీక్షలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్.నాయుడు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తిరుపతి నగరంలోని యుటిఎఫ్ కార్యాలయంలో సిపిఎస్ రద్దు కొరకు సంకల్పదీక్షను ఆదివారం ప్రారంభించారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతకాలంగా ఎదురు చూస్తున్న సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్.నాయుడు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారంలోపు సిపిఎస్‌ను రద్దు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఇప్పటికే అనేక రాష్ట్రాలు సిపిఎస్‌ను రద్దు చేశాయని, మరికొన్ని రాష్ట్రాలు రద్దు చేయడానికి ప్రయత్నాలు మొదలు పెట్టాయని తెలిపారు. కనుక వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ వెంటనే సిపిఎస్‌ను రద్దు చేయాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిజె.రాజశేఖర్, ముత్యాలరెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం చొరవ చూపి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ దేవరాల నిర్మల మాట్లాడుతూ సిపిఎస్ చందాగా ఉద్యోగుల నుంచి ప్రతినెలా వసూళ్లు చేస్తున్న వేలకోట్ల రూపాయలను షేర్ మార్కెట్‌లో పెట్టడం ద్వారా ఆయా ఉద్యోగుల భవిష్యత్తు అయోమయంలో పందని దీన్ని సవరించడానికి పాతపెన్షన్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు శేఖర్, సహాధ్యక్షులు సూర్యప్రకాష్, రాష్ట్ర కౌన్సిలర్ కుమారస్వామి, జిల్లా కార్యదర్శులు ప్రభాకర్, శ్రీనివాసులు, సురేష్, నాయకులు కొలత్తూరు భాస్కర్, ఓ.విజయకుమార్, బాబు, లక్ష్మీ, దీపిక, కవిత, రోజా, ఉదయ్‌కుమార్, వెంకటకృష్ణ, లక్ష్మీ, ఎస్‌కె బాషా, మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.


సంకల్పదీక్షలో యుటిఎఫ్ నాయకులు

శ్రీవారి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి-తిరుమల


తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకష్ణ రెడ్డి, కేంద్ర మంత్రి మురుగన్ స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. ప్రభుత్వ సలహా దారుడు సజ్జల రామకష్ణరెడ్డితో పాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలు కూడా ఉన్నారు.

సాయుధ దళంను తనిఖీ చేసిన డిఐజి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తిరుపతి పెరేడ్ మైదానంలో ఆదివారం జరిగిన ఇన్స్పెక్షన్ పెరేడ్‌ను అనంతపురం రేంజ్ డీఐజీ ఎం.రవి ప్రకాష్, జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఇన్స్పెక్షన్ పెరేడ్లో పాల్గొన్న ఏఆర్ పోలీస్, హోమ్ గార్డ్స్, బ్యాండ్ పార్టీ చాలా చక్కగా ప్రదర్శించారని వారిని అభినందించారు. ఈసందర్భంగా డిఐజి మాట్లాడుతూ పోలీస్ శాఖ ఒక క్రమశిక్షణతో కూడుకున్న వ్యవస్థ. ఆ క్రమశిక్షణను కాపాడుకుంటూ మనం మన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ, ప్రజలతో మర్యాదగా సోదరభావంతో సహద్భావంతో మెలగాలన్నారు. మనము, మన యూనిఫారం ఎంత చక్కగా ధరిస్తామో అదేవిధంగా చక్కటి సేవలను ప్రజలకు అందించి సమాజంలో పోలీస్‌శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. తిరుపతి మహా పుణ్యక్షేత్రం ఇక్కడ ఉత్సవాలు, పండుగలు నిత్యం జరుగుతూ ఉంటాయి. అందువలన తిరుపతికి అనునిత్యం విఐపిలు వరదలా వచ్చి వెళుతుంటారు. ఇక్కడ ఉద్యోగం చేయడం అనేది చాలా కష్టంతో కూడుకున్న పని, అయినా జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి తన మొదటి పోస్టింగ్‌లోనే చాలా పరిపక్వతతో ఆలోచిస్తూ, పనిచేస్తూ జిల్లాలోని సిబ్బందిని కూడా పనిచేయిస్తూ, జిల్లాలో శాంతి భద్రతలకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలలో ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించి, కాపాడుకుంటున్నారని అన్నారు. అదే సమయంలో నేరాలను కూడా నియంత్రిస్తూ, పుణ్య క్షేత్రాలకు వచ్చే భక్తులకు, ప్రముఖులకు రక్షణ కల్పిస్తూ, వారి నుంచి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటున్నారని, జిల్లా పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాల పునర్విభజన తర్వాత తిరుపతి జిల్లాలో నూతనంగా చేరిన గూడూరు సబ్ డివిజన్, శ్రీహరికోట, సత్యవేడు ఇండస్ట్రియల్ ఏరియాలు అతి ముఖ్యమైన ప్రాంతాలు కూడా కలవడం వలన రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లాగా ఏర్పడిందని, ఇక్కడి పోలీసు సిబ్బంది చాలా చక్కగా విధులు నిర్వహిస్తూ, శాంతి భద్రతలను కాపాడుతూ, ఏసమయంలోనైనా ప్రజలకు రక్షణ కల్పించుటకు తామున్నామనే భరోసా కల్పిస్తున్నారని అన్నారు. జిల్లాకు అంతరాష్ట్ర సరిహద్దులు కూడా ఉన్నందున రాబోయే సాధారణ ఎన్నికల సమయానికి మన శాఖ మరింత సన్నద్ధమవ్వాలన్నారు. ప్రతి అంశాన్ని చాలా సున్నితంగా తీసుకుని, పరిస్థితులకు తగ్గట్టు ప్రణాళికబద్ధంగా కర్తవ్యం నిర్వర్తించే, ప్రక్రియలో సాయుధదళం ముఖ్యపాత్ర పోషించాలని ఆదేశించారు. సాయుధ దళం, బీడీ టీం వారు ఏర్పాటు చేసిన అత్యవసర సమయంలో పోలీస్‌శాఖ ఉపయోగించే వివిధ రకాల ఆయుధాల స్టాళ్లను తనిఖీచేసి పరిశీలించారు. స్పెషల్ పార్టీ ప్రదర్శించిన మాబ్ ఆపరేషన్ డ్రిల్, హోస్టేజ్ రిలీజ్ ఆపరేషన్ డ్రిల్‌ను వీక్షించారు. అనంతరం ఇన్స్పెక్షన్ పెరేడ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. తిరుపతి జిల్లా సాయుధ దళ ప్రధాన కార్యాలయాన్ని తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించి, వాహనాలను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అదనపు ఎస్పీలు వెంకటరావు, కులశేఖర్, విమల కుమారి, సెబ్ జాయింట్ డైరెక్టర్ రాజేంద్ర, లక్ష్మీనారాయణరెడ్డి, సాయుధదళం, డీఎస్పీలు కాటమరాజు ట్రాఫిక్, రవీంద్రారెడ్డి, నందకిషోర్ సాయిదళం, లక్ష్మణ్ కుమార్ హోంగార్డ్స్, ఆర్‌ఐలు రెడ్డప్పరెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాసులు, చలపతి, నాగభూషణం, సాయుధ దళ సిబ్బంది పాల్గొన్నారు.



కందాటి శంకర్ రెడ్డి మృతికి అశ్రునివాళి


శంకర్ రెడ్డికి నివాళి అర్పిస్తున్న పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి మున్సిపల్ ఛైర్మన్ కందాటి శంకర్‌రెడ్డి (72) తీవ్ర అనారోగ్యంగో చెన్నై అపోలోలో ఆదివారం తెల్లవారుజామున మరణించారు. అనారోగ్య సమస్యలతో దాదాపు నెల రోజుల నుంచి చెన్నైలో ఆసుపత్రి చికిత్స పొందుతున్నారని, ఆయనకు మరోసారి బైపాస్ సర్జరీ చేసినట్లు బంధువులు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున మతి చెందడంతో ఆయన మతదేహాన్ని తిరుపతిలోని ఎయిర్ బైపాస్-రోడ్డులోని ఆయన నివాసం వద్ద భౌతిక కాయాన్ని తరలించారు. ఆదివారం సాయంత్రం పార్థవదేహాన్ని డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి, తిరుపతి, చంద్రగిరి ఎమ్మెల్యేలు కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఎస్వీయూ రిజిస్టర్ రాజారెడ్డి, తుడా సెక్రటరీ లక్ష్మి, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బొజ్జల గోపాలకష్ణారెడ్డి సతీమణి బొజ్జల బందమ్మ, సుళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే పరసారత్నం, ఆర్డీవో కనక నర్సారెడ్డి, మాజీ కౌన్సిలర్లు లలితమ్మ, అమ్ములమ్మ, జేడబ్ల్యు విజయ్‌కుమార్, లింగం రమేష్, వైసీపీ కార్పొరేటర్లు మునిరామిరెడ్డి, శేఖర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఆర్.శ్రీదేవి, వెంకటరెడ్డి పలువురు ఉన్నతాధికారులు సంతాపం తెలియజేశారు.



నారా చంద్రబాబునాయుడు సంతాపం...

తిరుపతి మున్సిపల్ చైర్మన్ కందాటి శంకర్‌రెడ్డి అనారోగ్యంతో మతి చెందడంతో ఆయన స్నేహితుడు టిడిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సంతాపం తెలియజేశారు. శంకర్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు ఎస్వీ యూనివర్సిటీలో కలిసి చదువుకున్నారు. మంచి స్నేహితులు కావడంతో 1998లో అప్పటి టిడిపి ప్రభుత్వం హయంలో కందాటి శంకర్‌రెడ్డి తుడా ఛైర్మన్‌గా పనిచేశారు. తుడా పరిధిలో పలు అభివద్ధి కార్యక్రమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 2002 సంవత్సరంలో మున్సిపల్ ఎన్నికల్లో ఛైర్మన్‌గా కందాటి శంకర్ రెడ్డి గెలుపు పొందారు. 2007 వరకు పదవుల్లో కొనసాగారు. శంకర్ రెడ్డి చైర్మన్ ఉన్న సమయంలో తిరుపతి అభివద్ధికి విశేష కషిచేశారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో శంకర్ రెడ్డి టిడిపి తరపున పుత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గాలి ముద్దుకష్ణమ నాయుడు చేతిలో ఓడిపోయారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి తరపున తిరుపతి అసెంబ్లీకి పోటీచేసి అప్పటి ప్రజారాజ్యం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సినీ నటుడు చిరంజీవి చేతిలో ఓడిపోయారు. 2013లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి సమక్షంలో శంకర్ రెడ్డి ఆ పార్టీలో చేరారు. రాష్ట్ర విభజన అనంతరం 2014 ఎన్నికల్లో తిరుపతి అసెంబ్లీకి ఇండిపెండెంట్‌గా పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి వెంకటరమణకు శంకర్ రెడ్డి మద్దతు తెలిపారు. ఆ తర్వాత ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు.

శంకర్‌రెడ్డి మృతికి సిపిఎం సంతాపం

తిరుపతి సిటీ: తిరుపతి మాజీ మున్సిపల్ చైర్మన్ కందాటి శంకర్‌రెడ్డి మతికి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తిరుపతి జిల్లా కమిటీ కార్యదర్శి వందవాసి నాగరాజు ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. శంకర్ రెడ్డి తిరుపతి మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సందర్భంగా ఆయన దృష్టికి తెచ్చిన సమస్యల్ని పరిష్కరించడానికి కృషిచేసే వారిని, కమ్యూనిస్టులు పట్ల వారి పోరాటాల పట్ల సానుకూలంగా ఉండేవారిని తెలిపారు.

నూతన పరకామణి భవనంలో
శ్రీవారి కానుకల లెక్కింపు ప్రారంభం



ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారికి భక్తులు సమర్పించిన హుండీ కానుకలను నూతన పరకామణి భవనంలో ఆదివారం ఉదయం నుండి లెక్కించడం ప్రారంభించినట్లు టిటిడి ఈవో ఏవి ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలో నూతన పరకామణి భవనంలో ఈవో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ బెంగుళూరుకు చెందిన దాత మురళీకష్ణ సహకారంతో నూతన పరకామణి భవనాన్ని అత్యాధునిక భద్రతతో ఏర్పాట్ను చేసినట్లు చెప్పారు. గత ఏడాది సెప్టెంబర్ 28న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నూతన పరకామణి భవనాన్న ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో సీసీ కెమెరాలు, ఇతర మౌలిక వసతులు కల్పన పూర్తయినందున ఆదివారం ఉదయం నుంచి కానుకలను లెక్కించడం ప్రారంభించినట్లు తెలియజేశారు. తిరుమల పెద్ద జీయర్ స్వామివారి ఆశీస్సులతో ఉదయం 5.30గంటలకు శ్రీవారి ఆలయం నుండి 12 హుండీలు చిన్న లిఫ్ట్ సహాయంతో లారీలో తరలించినట్లు చెప్పారు. ఇకపై ప్రతిరోజు అన్ని హుండీలు నూతన పరకామణి భవనానికి చేరుకుంటాయని అన్నారు. నెలరోజుల తరువాత ఆలయంలోని పరకామణి మండపాన్ని భక్తులు కూర్చునేందుకు అనువుగా తీర్చిదిద్దనున్నట్లు ఈవో వివరించారు. అంతకుముందు నూతన పరకామణి భవనంలో వాస్తు హోమం, గోపూజ, శ్రీవారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈవో పరకామణి లెక్కింపును పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఈవో పరకామణి ఇంచార్జ్ రాజేంద్రకుమార్, ఈఈలు శ్రీహరి, జగన్మోహన్ రెడ్డి, డీఈ రవిశంకర్ రెడ్డి, విజిఓ బాల్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'ఆస్టర్'లో ప్రపంచస్థాయి వైద్యసేవలు

- వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఆజాద్ మూపెన్
- ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ప్రారంభం
- హాజరైన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: భారతదేశంతో సహా ఏడు దేశాలలో వైద్యసేవలను విస్తరింపజేసి, అత్యాధునిక పరికరాలతో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్న ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ సంస్థ గత తొమ్మిది సంవత్సరాలుగా రాయలసీమ, నెల్లూరు ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తూ తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నారాయణాద్రి హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్‌ను ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, గనుల భూగర్భశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పర్యాటక మంత్రి ఆర్కే రోజా ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. వారితోపాటు రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, కోడూరు ఎమ్మెల్యే కోరముట్ల శ్రీనివాసులు, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్‌రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, నగర మేయర్ డాక్టర్ శిరీష, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి, తిరుపతి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హరికష్ణ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ వ్యవస్థాపక చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆజాద్ మూపెన్ మాట్లాడుతూ జిసిసి, భారతదేశంలోని ప్రముఖ ఇంటిగ్రేటెడ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్లలో ఒకటైన ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌ను ప్రారంభించిందన్నారు. భారతదేశంలోని టైర్ 2,3 నగరాలకు ఆస్టర్ తన హెల్త్‌కేర్ సేవలను విస్తరింపజేసే దష్టికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో 6వ ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ యూనిట్ భారతదేశంలో 18వది అని పేర్కొన్నారు. ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ప్రారంభంతో మేము ఒక అడుగు దగ్గరగా ఉన్నామన్నారు. టైర్ 2,3 నగరాల్లోని జనాభాకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించాలన్నదే మా దక్పథమని తెలిపారు. ఈప్రాంతాల్లోని ప్రజలకు సరసమైన ఖర్చుతో పాటు ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ చాలా అవసరమని, ఆస్టర్ నారాయణాద్రి ప్రారంభం మా పాదముద్రలను ఇంటి గుమ్మాలకు విస్తరించడానికి ఆస్టర్ అసెట్-లైట్ మోడల్ విధానాన్ని అనుసరిస్తూ, సేవ చేయడానికి ఉన్నామన్నారు. అందుకు ఓఅండ్ ఎం వ్యూహంలో భాగంగా, ఆస్టర్ ప్రస్తుతం ఉన్న 150 పడకల ఆసుపత్రిని 250 పడకలకు విస్తరించాలని నిర్ణయించామని, దీనిని పూర్తి-సేవ తతీయ సంరక్షణ కేంద్రంగా మారుస్తుందన్నారు. న్యూరోసైన్సెస్, మల్టీ-ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్, ఆంకాలజీ, గ్యాస్ట్రో సైన్సెస్, కార్డియాక్ సైన్సెస్ వంటి సూపర్ స్పెషాలిటీలతో పాటు రుమటాలజీ, ఎండోక్రినాలజీ, స్త్రీలు, పిల్లలు తదితర విభాగాలను అందుబాటులోకి తేవడమేకాక, అత్యాధునిక పరికరాలతో ఆసుపత్రిలో ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్‌ను 24గంటలూ అందిస్తున్నామని తెలిపారు. ఎటువంటి అత్యవసర సమయంలోనైనా మెరుగైన వైద్య సేవలు ఆస్టర్ ఆసుపత్రిలో పొందవచ్చని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ఆస్టర్ హాస్పిటల్ తిరుపతిలో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తన పౌరులకు అత్యుత్తమ నాణ్యమైన సంరక్షణను అందించడంలో ఎల్లప్పుడూ విశ్వసిస్తుందని తెలిపారు. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ వైద్యానికి రాష్ట్రప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తూ మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నదన్నారు. అత్యాధునిక వైద్యపరికరాలతో ఆస్టర్ నారాయణద్రి ఆసుపత్రిలో కూడా ఆరోగ్యశ్రీ వైద్య సేవలు ఉచితంగా అందించడం వలన పేదప్రజలకు మంచి వైద్యం అందుతున్నదని తెలిపారు. మంత్రి ఆర్కే.రోజా మాట్లాడుతూ మెడికల్ హబ్‌గా అభివద్ధి చెందుతున్న తిరుపతిలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆస్టర్ హెల్త్ క్లినిక్ వారు నారాయణాద్రి హాస్పిటల్ అనుసంధానంగా ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అనంతరం ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సునంద కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ, నెల్లూరు జిల్లా ప్రజలకు అందుబాటు ధరలలో, అంతర్జాతీయ ప్రమాణాలతో, తతీయ ఆరోగ్య సంరక్షణను అందించాలనే ఉద్దేశ్యంతో 2014లో నారాయణాద్రి హాస్పిటల్ అండ్‌రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభించామని అన్నారు. ఎన్‌హెచ్‌ఆర్ఐ వారి అంచనాలకు తగ్గట్టుగానే నిలిచిందని తెలిపారు. ఆరోగ్య సంరక్షణ ఇక నుంచి ఎన్‌హెచ్‌ఆర్ఐ సేవలను ఆస్టర్-నారాయణాద్రి హాస్పిటల్స్ పేరుతో చేపట్టనున్నామని, ఈ కలయిక వారి ఆరోగ్య సంరక్షణ స్థాయిని ముందుకు తీసుకెళ్తుందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రముఖ పలమనాలజీ వైద్య నిపుణులు డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ గోపికష్ణారెడ్డి, డాక్టర్ మధు కష్ణారెడ్డి, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ నాగరాజు, ప్రేమ్ కుమార్, రాజకీయ ప్రముఖులు అధికారులు, ప్రముఖ వైద్యులు, ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






గ్రామాల్లో విస్తృతంగా జోడియాత్ర



ప్రజాశక్తి-బాలాయపల్లి: భారతీయ జనతా పార్టీ ఆదానికి కోట్లు ఇచ్చి కోటేశ్వరుని చేస్తుందని మాజీ కేంద్రమంత్రి, తిరుపతి పార్లమెంటు మాజీ ఎంపీ చింతామోహన్ అన్నారు. ఆదివారం జోడియాత్రలో భాగంగా బాలాయపల్లి మండలం గొట్టికాడు, జయంపు, హస్త కావేరి తదితర గ్రామాల్లో ఇంటింటికీ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ఉపాధి హామీ పథకానికి డబ్బులు ఇవ్వలేదని.. ఉన్న డబ్బంతా ఆదానికి కోట్లు ఇచ్చి కోటేశ్వరుని చేస్తూ వస్తోందని.. ఇక వైసీపీ ఆదాని జోబులోకి వెళ్లిపోయిందని.. దేశంలో పేదవాళ్లు రోజురోజుకీ నిరుపేదలుగానే మారిపోతున్నారని వాపోయారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఓడిపోవడం ఖాయమని తెలిపారు. పేద రైతులు బ్యాంకులలో తీసుకున్న రుణాలు వెంటనే రద్దు చేయాలన్నారు. అప్పటి ఇందిరాగాంధీ పేదలకు ఇచ్చిన వేలాది డీకేటీ భూములను కోటీశ్వరులకు కట్టబెట్టడం అన్యాయమని వాపోయారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ.. పావలా వడ్డీ ఎక్కడ ఇస్తున్నారని ప్రశ్నించారు. రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కడం లేదని వాపోయారు. అనంతరం ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పంట శ్రీనివాసులురెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీమహాలక్ష్మి ఆలయంలో పూజలు



ప్రజాశక్తి-పిచ్చాటూరు: నింద్ర మండలం కూనమరాజుపాళెం గ్రామంలో వెలసిన శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మాఘ పూర్ణిమను పురస్కరించుకొని ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై అమ్మవారికి అభిషేకాలు , హోమాలు చేపట్టారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదానం చేశారు. సాయంత్రం తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హరికథ, అన్నమాచార్య సంకీర్తనలు గానం చేశారు. కార్యక్రమాలు శ్రీగీతా మందిర ఆశ్రమం పీఠాధిపతి శ్రీ పుండరీక వరదానందస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రూపేష్ క్రిష్ణ ఆచార్యులు, ఆలయ ధర్మకర్త మునిరత్నం ఆచారి, ఉభయదారులు గాంధీ, కార్య నిర్వాహకులు మురళీమోహన్, భక్తులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి మంత్రి పెద్దిరెడ్డికి ఆహ్వానం



ప్రజాశక్తి-సత్యవేడు రూరల్: సురుటుపల్లి మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను ఛైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, పాలకమండలి సభ్యులు, జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అందించారు. ఆదివారం రేణిగుంట విమానాశ్రయంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సురుటుపల్లి పల్లికొండేశ్వర స్వామి ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు చేశారు.

వాలీబాల్ విజేతగా నర్సింగాపురం



ప్రజాశక్తి-రేణిగుంట: నెహ్రూ యువ కేంద్రం చిత్తూరు ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ రేణిగుంట సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జీవాగ్రంలోని పీఎం హైస్కూల్ మైదానంలో నిర్వహించిన తొట్టంబేడు బ్లాక్ లెవెల్ వాలీబాల్ పోటీలలో ఎనిమిది టీములు పాల్గొన్నాయి. ఉదయం టోర్నమెంటును ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ప్రారంభించారు. నర్సింగాపురం- జట్టు ఐదు పాయింట్ల తేడాతో ఘన విజయం సాధించింది. రన్నర్స్, విన్నర్స్‌కు మెడల్స్, సర్టిఫికెట్లతో పాటు నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ముఖ్య సలహాదారులు అమ్ములు రాజు, శివకుమార్, శ్రీపతి, నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్లు, నవ తేజ, సాయికుమార్, విజయ, చామంతి, ఆషా సంస్థ సభ్యులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాలలో ఉద్రిక్తత





ప్రజాశక్తి-గూడూరు: గూడూరు నారాయణ ఇంజినీరింగ్ కాలేజ్ వద్ద ఆదివారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. శనివారం నారాయణ కాలేజీ హాస్టల్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి ధరణేశ్వర్‌రెడ్డిది ఆత్మహత్య కాదని.. హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని మతుని కుటుంబ సభ్యులు కాలేజీ హాస్టల్ వద్ద ఆందోళన చేపట్టారు. మతుని కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు కళాశాల వద్ద హాస్టల్లోకి వెళ్లి అద్దాలను పగలగొట్టి ఫర్నిచర్లను ధ్వంసం చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఒకటో పట్టణ ఎస్సై పవన్ కుమార్ ఎడమ చేతికి స్వల్పంగా గాయమైంది. ఒకానొక సమయంలో సహనం కోల్పోయిన మతుని బంధువులు పోలీసులపై తిరగబడ్డారు. బాధితులు ఆందోళన ఉధతం చేయడంతో భారీ ఎత్తున పోలీసులు నారాయణ కాలేజీ వద్దకు చేరుకున్నారు. విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి కాలేజ్ హాస్టల్ ముందు బైఠాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

సమిష్టి కృషితో గూడూరు మండలాభివృద్ధి



ప్రజాశక్తి-గూడూరు: సమిష్టి కృషితో గూడూరు మండలాభివృద్ధి సాధ్యమని.. ప్రతిఒక్కరూ సహకరించాలని ఎంపీపీ బూదూరు గురవయ్య అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గూడూరు మండలంలోని 19 పంచాయతీలలో అభివద్ధి పనులను గుర్తించి 15వ ఆర్థిక సంఘం నిధులతో పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోరి సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తున్నారన్నారు. గ్రామ సచివాలయాల ఏర్పాటుతో పేద ప్రజల సమస్యలను అక్కడే పరిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. ఏఎంసీ ఛైర్మన్ ఓడూరు యమనమ్మ మాట్లాడుతూ ఏఎంసీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని.. త్వరలోనే ప్రభుత్వ పెద్దలతో వాటిని ప్రారంభిస్తామన్నారు. తహశీల్దారు బాలలీలారాణి మాట్లాడుతూ గూడూరు మండలంలో ఎక్కడైనా సాదా బైనామా, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నా రెవెన్యూ అధికారులను సంప్రదిస్తే వారికే ఆ భూమిని కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సోమవారం ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, గూడూరు మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రూ.1.20 కోట్లు మంజూరైందని.. జీఎస్టీ ప్రధాన కారణంగా ఎవరూ పనులు చేసేందుకు ముందుకు రావడం లేదన్నారు. మార్చిలోపు ఈ పనులను ప్రారంభించకపోతే నిధులు వెనక్కి వెళ్లిపోయే ప్రమాదం ఉందన్నారు. గూడూరు మండలం మొత్తం 350 ఇళ్లు మంజూరయ్యాయని.. 268 ఇళ్లు వివిధ దశలలో ఉన్నాయని.. మిగిలిన ఇళ్లు త్వరలోనే ప్రారంభించాలన్నారు. రెండో విడత ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ చేసుకుని త్వరగా కట్టుకోవాన్నారు. ఇప్పటివరకు గూడూరు మండలంలో 1168 పట్టాలు ఇచ్చారని.. మొదటి విడత 367 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మానం ఇంద్రాణి, ఎంపీటీసీలు గడ్డం సహదేవ్, నాగమణి, సర్పంచులు, ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వానికి అంతిమయాత్ర ఆరంభం

టీడీపీ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



ప్రజాశక్తి -గూడూరు: నారా లోకేష్ పాదయాత్రతో జగన్ ప్రభుత్వానికి అంతిమయాత్ర ఆరంభమైందని గూడూరు నియోజకవర్గం టీడీపీ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పంచాయతీ నిధులను స్వాహా చేసి పంచాయతీ సర్పంచులకు చుక్కలు చూపిస్తున్నారన్నారు. అప్పుల పాలన చేస్తూ.. ప్రజలపై పన్నుల భారం మోపుతోందని, టీడీపీ అధికారంలోకి వస్తే సుపరిపాలనందిస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్రంలో జరుగుతున్న అకత్యాలను ప్రజలకు పాదయాత్ర ద్వారా తెలియజేయాలని యాత్రకు తరలివస్తున్న విశేష జనసంద్రాన్ని చూసి వైసిపి నాయకులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరుకు ఖాకీ దుస్తులు వదిలి ఖైదీ దుస్తులు ధరించే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఆ భయంతోనే పోలీసు ఉన్నతాధికారులను తమ చెప్పుచేతలలో పెట్టుకుని పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సష్టిస్తున్నారని 100 కిలోమీటర్ల పాదయాత్రకే తల్లడిల్లిపోతున్న వైసిపి నాయకులు పాదయాత్రలో అడుగడుగునా అడ్డంకులు సష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. అన్ని అనుమతులు ఉన్నా సరే మూడు వాహనాలను సీజ్ చేశారని.. బహిరంగ సభను జరుపకుండా ఆపివేశారన్నారు. పాదయాత్రను పోలీసులు అడ్డుకుని ఇబ్బందులు కలిస్తున్నారని.. కార్యకర్తలపై దాడులు చేసి హత్యాయత్న కేసులు పెట్టడం వైసీపీ చేష్టలకు నిదర్శనమన్నారు. నిబంధనలు ఉల్లంఘించారంటూ యువకులతో పాటు నేతలపై ఐపీసీ సెక్షన్స్ కింద కేసులు నమోదు చేయడం అవమానుషమన్నారు. అడ్డంకులు సష్టించి అడ్డుకోవడం పోలీసులు దాడి చేస్తూ తమ విధులకు భంగం కలిగించారంటూ టి.డి.పి నేతల పైనే కేసులు నమోదు చేస్తున్నారంటే పోలీస్ వ్యవస్థ ఎంత దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. లోకేష్ పాదయాత్రలో ప్రచార రథాలు ఎక్కొద్దు.. మైకులు వాడొద్దు అనడం దారుణమని.. జగన్మోహన్‌రెడ్డి చేసిన పాదయాత్రలో ప్రచార రథాలు ఎక్కకుండా చెట్లపైన ఎక్కి ప్రచారాలు చేశారా అని ప్రశ్నించారు. పాదయాత్రలో మైక్ వాడవద్దని, ప్రచార రథాలు ఎక్కవద్దనటం సిగ్గుచేటన్నారు. గతంలో జగన్మో హన్‌రెడ్డి పాదయాత్ర చేసినపుడు చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఆయనకు ఎలాంటి అడ్డంకులు పెట్టలేదని.. పోలీసుల సహకారంతో ప్రశాంతంగా జరుపుకోమని విశేషమైన వాతావరణాన్ని కలిగించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. అలాంటి దానిని మరిచి టీడీపీ శాంతియుతంగా పాదయాత్ర చేస్తుంటే గిట్టని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పోలీసులతో దాడి చేయించడం రాక్షసత్వమని పేర్కొన్నారు. 6వ తేదీ నుంచి ప్రారంభమయ్యే గూడూరు నియోజకవర్గం ఇంటింటికీ సునీల్ కుమార్ కార్యక్రమంలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయాలు.. ప్రజా సేవాలయాలు..!





ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సచివాలయాలు.. ప్రజా సేవాలయాలని.. ప్రజా సమస్యలకు సచివాలయాలతో అక్కడికక్కడే పరిష్కారం దొరుకుతోందని. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఇంటికే నేరుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంగళం పరిధిలోని రణధరపురం గ్రామ పంచాయతీ, మంగళం గ్రామపంచాయతీలలో సుమారు రూ.80 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాలను ఆయనతోపాటు తిరుపతి రూరల్ మండలాధ్యక్షులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. సాంప్రదాయ కళల క్రియేటివిటీ అకాడమీ డైరెక్టర్ చిలమంద మునికష్ణయ్య, సర్పంచ్ గంగారపు వరలక్ష్మి రాంబాబు, పంచాయతీ ఇన్‌ఛార్జి చిలమంద హరికష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. సచివాలయంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు.. పౌర సేవలను గ్రామపంచాయతీ ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అలానే రణధీరపురం పంచాయతీలో పంచాయతీ ఇన్‌ఛార్జి పీఎం లక్ష్మీనారాయణ, సర్పంచి లీలావతి, ఉపసర్పంచి మల్లెమొగ్గల ఉమాపతి, సప్తగిరి కాలనీ గ్రామపంచాయతీ ఇన్‌ఛార్జి, ఉపసర్పంచ్ వసంతు అశోక్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు పూర్ణకుంభం స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రళయకావేరి నారాయణరెడ్డి, తిరుమలనగర్ పంచాయతీ ఇన్‌ఛార్జి గుండ్రాజు శివశంకర్ రాజు, మంగళం పంచాయతీ ఉపసర్పంచి బైరెడ్డి రమేష్, ఎంపీటీసీ లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి రాజేష్, పంచాయతీరాజ్ విభాగం డీఈ ప్రభాకర్ రెడ్డి, ఏఈ రాజమస్తానయ్య, తిరుపతి రూరల్ ఎంపీడీవో వెంకటనారాయణ, ఏపీఎం గురునాథరెడ్డి, తిరుమల నగర్ పంచాయతీ ఉపసర్పంచి తిరుమల ప్రసాద్ బాబు, వార్డు మెంబర్లు, చిట్టి, రమేష్, దయాకర్, కయ్యాల భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

యువగళం లోకేష్ పాదయాత్రకు అన్నివర్గాల మద్దతు



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజల మద్దతు లభిస్తోందని, ప్రజల కష్టాలు, సమస్యలు వింటూ భరోసా ఇస్తూ ముందుకు సాగుతోందని నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ తెలిపారు. పదో రోజు పూతలపట్టు నియోజకగర్గంలో జరిగిన యువగళం పాదయాత్రలో గాలి భానుప్రకాష్ పాల్గొని లోకేష్ వెంట కలిసి నడిచారు. దారి పొడవునా రైతులు రైతుకూలీలు, మహిళలు, యువత పాదయాత్రలో లోకేష్‌ను కలిసి తమ కష్టాలు తెలియజేస్తున్నారు. వైసీపీ పాలనలో పెరిగిన నిత్యావసర ధరలు, ఇంటి పన్నులు, కరెంట్ ఛార్జీలతో కుటుంబ ఆర్థిక భారం మోయలేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన చెందుతున్నారు. యువతకు ప్రత్యేక మ్యానిఫెస్టో తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇస్తున్నారని తెలిపారు. సైకో పాలన పోవాలి-సైకిల్ పాలన రావాలంటూ యువత పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ పాదయాత్రలో లోకేష్ వెంట నడుస్తున్నారని వివరించారు.

కాపుల అభివృద్ధికి చర్యలు శూన్యం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్రంలోని కాపులకు సీఎం జగన్మోహన్ రెడ్డి ఏం చేశారో చెప్పాలని జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ ఇన్‌ఛార్జి కిరణ్ రాయల్ డిమాండ్ చేశారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ మంత్రులు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకుని రాష్ట్ర అభివద్ధిని మరిచిపోతున్నారని, ముఖ్యంగా ఐటీ శాఖ మంత్రిగా ఉన్న గుడివాడ అమర్నాథ్‌తో రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు వచ్చాయో చెప్పాలన్నారు. ఇకపోతే తెలంగాణ ఐటీ శాఖ మంత్రిగా కేటీఆర్ ఎన్నో బహత్తర పరిశ్రమలను తన రాష్ట్రానికి తెచ్చుకోగలుగుతున్నారని తెలిపారు. మంత్రి పదవిని అడ్డుపెట్టుకుని గుడివాడ అమర్నాథ్ భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. వైసీపీలో ఉన్న సగం మంది తల్లి కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని స్పష్టం చేశారు. మరోసారి జనసేన అధినేతపై విమర్శలు చేస్తే ఊరుకోబోమని తీవ్రంగా హెచ్చరికలు జారీ చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ తిరుపతి పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, లీగల్‌సెల్ నాయకులు ముక్కు సత్యవంతుడు, సుమన్ రాయల్, బాలాజీ, పురుషోత్తం, ఆదికేశవులు పాల్గొన్నారు.

జగన్ కళ్లతో చూడొద్దు 'జీవీఎల్'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : అవకాశవాద రాజకీయాలకు బలైన ఆంధ్రా యువతకు బాసటగా నిలిచి, ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర వాస్తవ స్థితిగతులను జగన్ కళ్లతో కాకుండా బీజేపీ నేత జీవీఎల్ నరసింహారావు తన కళ్లతో చూడాలని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ వెల్ఫేర్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆదివారం హితవు పలికారు. జగన్ ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి శక్తివంచన లేకుండా శ్రమించే జీవీఎల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాగోగుల గురించి మాత్రం కష్టి చేయడని ఉమేష్ ఆరోపించారు.

రాబోయే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ



ప్రజాశక్తి-శ్రీకాళహస్తిరూరల్: మండలంలోని ఉడుమలపాడు పంచాయతీలో ఆదివారం రాచగున్నేరి పంచాయతీ మాజీ సర్పంచ్, జె.కె స్టీల్స్ అధినేత బొల్లినేని జగన్నాథంనాయుడు గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 లో జరుగబోయే శాసన సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఉడుమలపాడు పంచాయతీ గ్రామ ప్రజలు తనకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో బొల్లినేని జగన్నాథం నాయుడు అనుచరులు, ఉడుమలపాడు పంచాయతీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దేవయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని రాస్ పద్మసాయి స్వయం సహాయక సంఘం సభ్యురాలు పద్మ భర్త దేవయ్య ఆదివారం మృతిచెందారు. దేవయ్య కేబీఆర్‌పురం స్వగ్రామం కావడంతో పద్మ సాయి స్వయం సహాయక సంఘ సభ్యులు కలిసి గ్రామానికి చేరుకొని కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వైసీపీలో నమ్మకంగా పనిచేద్దాం..!



ప్రజాశక్తి-బాలాయపల్లి: సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు నమ్మకంగా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ ఛైర్మన్, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బాలాయపల్లి మండల కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కేటాయించిన గహాలకు వెళ్లి జగనన్న పథకాలను వివరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో వెంకటగిరి నియోజవర్గ కోఆర్డినేటర్ సత్యనారాయణరెడ్డి, బాలాయపల్లి కన్వీనర్ తాళ్ళూరు వెంకట బంగారు ప్రసాద్ చౌదరి, నెమళ్ళపూడి సురేష్ రెడ్డి, బాలాయపల్లి ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రలో విజయబాబు



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రకు మద్దతుగా నగరి నియోకవర్గ టీడీపీ నాయకులు పోతుగుంట విజయబాబు పాల్గొన్నారు. ఆదివారం పూతలపట్టు నియోజకవర్గం కాణిపాకంలో లోకేష్ బాబుతో కలిసి పాదయాత్ర చేశారు. నగరి నియోజకవర్గంలో టీడీపీ గెలిచేందుకు కష్టపడి పనిచేయాలని ఈ సందర్భంగా లోకేష్ బాబు సూచించారు. విజయబాబుతో పాటు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి సుమన్‌నాయుడు పాదయాత్రలో పాల్గొన్నారు.

మిరప రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మిరప రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, రైతు సంక్షేమం అంతా ప్రకటనలకే పరిమితమైందని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ ఆదివారం విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5.55 లక్షల ఎకరాల్లో రైతులు మిరప సాగుచేశారని తెలిపారు. గత ఏడాది 4.60 లక్షల ఎకరాల్లో మిరప వేయగా, ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. మిరప ప్రధాన వాణిజ్యపంట అయిన మిరపకు కూడా అంతుపట్టని తెగుళ్ల సోకాయని, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఏంచేస్తున్నారో తెలియడం లేదని విమర్శించారు. గత వారం క్వింటాల్ మిర్చి ధర రూ.18 వేల నుంచి రూ.22 వేలుంటే, ఇప్పుడు రూ.15 వేలకు పడిపోయిందని వాపోయారు.

పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-ఓజిలి: ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఓ యువకుడు నిప్పంటించుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు..కోట మండలం చంద్రశేఖరపురం గ్రామానికి చెందిన తేజ(20) కురుగొండ గ్రామానికి చెందిన యువతితో ప్రేమ వ్యవహారం కారణంగా యువతి ఇంటిముందు పురుగుల మందు తాగి ఒంటిపై పెట్రోల్ పోసుకొని బెదిరించే ప్రయత్నంలో పొరపాటున నిప్పు అంటుకోవడంతో స్థానికులు 108 వాహనంలో గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. తేజ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ దారం ఆదిలక్ష్మి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గణపతి ఆలయంలో అన్నదానం



ప్రజాశక్తి-నాయుడుపేట: పట్టణంలోని లోతువానిగుంట శ్రీ సిద్ధి బుద్ధి సమేత లక్ష్మీగణపతి స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం మాఘ పౌర్ణమి సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. స్వామివారికి వివిధ అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కేశవులు ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ వినుకొండ ధనంజయ, ముని, వినోద్, వినుకొండ శివ, దుర్గాప్రసాద్, ప్రతాప్, బాలాజీ, లోకేష్, హరికష్ణ, మోహన్, హరి తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి సైన్సు ప్రదర్శనలు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక బాలురు ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా స్థాయి సైన్సు ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఆ మేరకు అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను డీఈవో డాక్టర్ శేఖర్, జిల్లా సైన్సు అధికారి భానుప్రసాద్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదివరకే మండల స్థాయిలో ఎంపికైన ప్రదర్శనల్లో మొత్తం(మండలానికి ఐదు చొప్పున) 170 ప్రాజెక్టులపై జిల్లా స్థాయి సైన్స్ పోటీలు జరగనున్నాయని చెప్పారు. ఇందులో ఎంపికైన అత్యుత్తమ 10 ప్రదర్శనలను ఈనెల విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొననున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లోని పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సైన్సు ప్రదర్శనలు తిలకించడానికి తరలిరావాలని కోరారు.

అమ్మకు వందనం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక విశ్వభారతి ఉన్నత పాఠశాలలో ఆదివారం ఘనంగా అమ్మకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లి పాదాలకు పాదపూజ చేసి ఆశీస్సులు పొందారు. కరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ భారతీయ సంస్కతిలో స్త్రీలకు సమున్నత స్థానం ఉందని, ఎన్ని జన్మలెత్తినా తల్లి ఋణం తీర్చుకోలేనిదని అన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.

ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి పోరాడుతాం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పోరాడుతామని ఆలిండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంటా నరసింహులు స్పష్టం చేశారు. ఆదివారం తిరుపతి నగర పరిధిలోని అంబేద్కర్ భవన్లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా నరసింహులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజల అభ్యున్నతికి విస్తతంగా పోరాటం చేయడానికి నూతన నియామకాలను చేపడుతున్నామన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పూసపాటి వెంకటరమణ, తిరుపతి జిల్లా అధ్యక్షులుగా వెంకటాచలం, రాష్ట్ర కన్వీనర్ గా కోగిల ధర్మయ్యలను నియమిస్తున్నామన్నారు. వెల్ఫేర్ ఆర్గనైజేషన్ లీగల్ అడ్వైజర్ వెంకట్ రాజు, చిరంజీవి, నాగిరెడ్డి, పసల వాసు పాల్గొన్నారు.

ఆటో కార్మికులు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-చిల్లకూరు: చిల్లకూరు దర్గా సెంటర్‌లో తిరుపతి జిల్లా సీపీఎం పార్టీ నాయకులు ఎస్ ముత్యాలు ఆధ్వర్యంలో ఆదివారం చిల్లకూరు మండల ఆటో కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా నాయకులు బీవీ రమణయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆటో కార్మికులు ఖాకీ షర్ట్ ధరించి ఆటో లైసెన్స్ ఉండాలని, ఆటో డ్రైవర్ పక్కన ఎవరూ కూర్చోరాదని, ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు. నిబంధనల ప్రకారం ప్రయాణికులను ఎక్కించుకోవాలని ఆటో కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

టిప్పర్‌ను ఢీకొని ఇద్దరి దుర్మరణం

ప్రజాశక్తి-పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని అక్కగారిపేట వద్ద జాతీయ రహదారిపై నాయుడుపేట వైపు నుంచి శ్రీకాళహస్తి వైపు వెళ్తున్న టిప్పర్‌ను వెనుక నుంచి వెళుతున్న బైక్ ఢీకొనడంతో అక్కడికక్కడే ఇద్దరు దుర్మరణం చెందారు. పుంగనూరుకు చెందిన ధర్మయ్య (32), హర్షవర్ధన్‌రెడ్డి(30), అజయ్ తులసి ముగ్గురు సొంత పనులపై నాయుడుపేట వెళ్లి పనులు ముగించుకొని తిరిగి శ్రీకాళహస్తి వెళ్తున్న సమయంలో టిప్పర్‌ను వెనుక నుంచి ఢీకొన్నారు. ప్రమాదంలో ధర్మయ్య, హర్షవర్ధన్ రెడ్డి అక్కడికక్కడే మరణించారు. అజయ్ తులసిని చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పెళ్లకూరు ఇన్‌ఛార్జి ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.